

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం

**Voice of the leader**

తిరుమల కొండను భక్తులకు దూరం చేయాలని అనుకుంటున్నారా? అద్దెలు 1100శాతం పెరగటం వెనక మీ ఉద్దేశ్యం ఏంటి? కలియుగ వైకుంఠం విషయంలో అహంకారం వద్దు.



వాతావరణం
32° 24°-32°
గాలిలో తేమ 86%
పొడిగానే ఉంటుంది
శని 32° | ఆది 31° | సోమ 33°

**FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH**



# నిర్విరామంగా

## పదునెక్కుతున్న చంద్రబాబు కార్యాచరణ

> “ తెలుగుదేశం పార్టీ శ్రేణులు కొత్త చంద్రబాబును చూస్తున్నాయి. ఇప్పటి వరకు విజన్, అభివృద్ధి అనే కోణంలోనే అందరూ చంద్రబాబును చూసారు. ప్రత్యర్థులపై నిప్పులు చెరుగుతూ చంద్రబాబు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతున్నారు.

చంద్రబాబు కార్యాచరణ మారుతోంది. దూకుడు పెరిగింది. స్వరం తీవ్రత హెచ్చింది. ప్రత్యర్థులకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేస్తూ పార్టీ శ్రేణుల్లో మనోస్థైర్యం పెంచుతున్నారు. రాష్ట్రంలో ఏ క్షణంలో ఎన్నికలు జరిగినా ఎదుర్కొనే దిశగా తెలుగుదేశం పార్టీ శ్రేణులను చంద్రబాబు నాయుడు సమాయత్తం చేస్తున్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పరిశీలకులుతో నిర్విరామంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ సమావేశంలో పలు అంశాలపై దిశానిర్దేశం చేస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు అలసత్వంతో ఇంట్లో కూర్చొని రాజకీయం చేయాలని అనుకుంటే కుదరదన్నారు. తాను ప్రతి విషయాన్ని గమనిస్తూనే వున్నానని చెప్పారు. టిక్కెట్లు విషయంలో ఎవరూ సిఫార్సులు చేయవద్దని సూచించారు. నియోజకవర్గంలో గెలవగలమని నమ్మకం కలిగించిన వారికే టిక్కెట్ ఇవ్వటం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తెగించి పోరాడాలని ఆయన ఆదేశించారు. పోలీసు కేసులు అక్రమంగా నమోదు చేసిన పక్షంలో, న్యాయస్థానాల ద్వారా వారిని కాపాడుకునే బాధ్యత తాను స్వయంగా స్వీకరిస్తానన్నారు. ఇటీవల కుప్పం, పుంగనూరులలో జరిగిన సంఘటనను చంద్రబాబు ఈ సందర్భంగా ఉదహరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరుగుతున్న తీరుతెన్నులను సమీక్షిస్తున్నారు. అధికార పార్టీ అడ్డగోలు దోపిడీకి ఉత్తరాంధ్ర బలయి పోతున్నదని ఆయనావేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పార్టీలో తలెత్తే సమస్యలు, విబేధాలు తక్షణమే పరిష్కరించటం లేదా అధినాయకత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు ప్రత్యేకంగా ఒక 'వార్' రూం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. సభ్యత్వ నమోదుపై పలు నియోజకవర్గాలలో నాయకులు అలసత్వం వహిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వేగవంతం చేయాలని సూచించారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

తెలుగుదేశం వైపు యువకులు ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 94% | 3% | 3% |


రేపటి ప్రశ్న : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని పార్టీలు కలిసి ఉద్యమించాలని భావిస్తున్నారా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**




## జీవో నంబర్ 1 సస్పెన్షన్: హైకోర్టు

రహదారులపై బహిరంగ సభలు, సమావేశాల నిర్వహణకు సంబంధించి పలు ఆంక్షలతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1ని ఈ నెల 23 వరకు సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్షాల భావ ప్రకటన స్వేచ్ఛను హరించేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా జీవో జారీ చేసిందని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నిబంధనలకు విరుద్ధంగా ఉందని అభిప్రాయపడిన డివిజన్ బెంచ్ కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను 20కి వాయిదా వేసింది. దీని రద్దుకోసం ప్రతి పక్షాలు ఆందోళన చేస్తున్నాయి.

ఉత్తరాంధ్ర పేజీ 2



గంజాయి అమ్మకాలతో యువత జీవితాలు నాశనం

రాష్ట్రీయం పేజీ 7



లోకేశ్‌ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజావాణి పేజీ 9



తిరుమలను దోపిడీ కేంద్రంగా మార్చిన జగన్: ఫుట్టా

చైతన్యరథం పేజీ 14



స్వామి వివేకానంద స్ఫూర్తిగా ముందుకెళదాం

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



> వైసీపీ పాలనలో సామాన్యులపై మోయలేని భారం పడింది. నిత్యావసరాల పెంపుతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం చోద్యం చూస్తోంది తప్ప చర్యల్లేవ్
>
> - కిమిడి నాగార్జున, చీపురుపల్లి ఇన్‌చార్జి

గమనించండి

తెలుసుకోండి

## వైసిపి హయాంలో కుంటుపడిన అభివృద్ధి: తోయక

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి గుమ్మలక్ష్మీపురం మండలం డి. మండలో జరిగింది. టిడిపి కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటు పడిందని, ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని, గిరిజనులను నిర్లక్ష్యం చేస్తుందని, యువతని మోసం చేసిందని, మహిళలకు అన్యాయం చేశారన్నారు.

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయాలి

హుకుంపేట మండలంలోని పట్టం పంచాయతీ కేంద్రంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. పంచాయతీ టీడీపీ కార్యకర్తలు బేసు సుబ్బారావు పాల్గొన్నారు. పట్టం పంచాయతీ పరిధి గ్రామాల్లో ఎక్కడ చూసినా తాగునీరు, రోడ్డు సమస్య నెలకొందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుని సీఎం చేస్తే పట్టం పంచాయతీ పరిధి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

పిలుపు

## ప్రతి నిరుద్యోగ యువకుడు ఆలోచించాలి

రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువత ప్రతి విషయం మీద ఆలోచించాలని జిల్లా టిడిపి తెలుగు యువత ఉపాధ్యక్షుడు, ఎంపిటిసి సభ్యుడు దుర్గాసి కోటేశ్వరరావు అన్నారు. జమ్ములో మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఎటువంటి ఉపాధి కల్పించలేదన్నారు. రైతులకు మేలు చేయలేదనీ, గ్రామాల్లో అభివృద్ధి ఆగిందన్నారు. తద్వారా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. మళ్లీ టిడిపి అధికారంలోకి రావాలన్నారు.



# మాట తప్పి, మడమ తిప్పి నిరుద్యోగుల్ని మోసగించారు

- సైకో పాలన పోవాలి - సైకిల్ పాలన రావాలి
- మాడుగుల ఇన్‌చార్జి పివిజి కుమార్

మాడుగుల నియోజకవర్గం, దేవరాపల్లి మండలం, తమరబ్బా, చింతలపూడి గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. నియెజకవర్గ ఇంఛార్జి పివిజి కుమార్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేస్తానని మాట ఇచ్చి, మడమ తిప్పి, నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. అంతేకాకుండా నిత్యావసర ధరలు గ్యాస్, వంట నూనె ధరలు భారీగా పెంచేశారనీ, రైతు పంటకు గిట్టుబాటు ధరలు లేవని, రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. రైతన్నలకు ఉచిత బోర్లు ఇస్తానని చెప్పి, మాట తప్పి వారినీ మోసం చేశారన్నారు. వృద్ధులకు పెన్షన్లు తొలగించి, వారి ఉసురు కూడా పోసుకుంటున్నాడన్నారు. సంక్షేమం పేరు చెప్పి, అవినీతికి పాల్పడుతున్నాడని, ఈ అనర్ధాలు అన్ని పోవాలంటే సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు. ఈ అసమర్థత ప్రభుత్వం పోవాలి అంటే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి అఖండ మెజార్టీ సాధించిపెట్టి, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఓడిపోతామన్న భయంతోనే వైసిపి నేతల అవాకులు,చవాకులు

రానున్న ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే వైసిపి మంత్రులు ప్రతిపక్ష నాయకులపై అవాకులు, చెవాకులు పేలుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కురుపాం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. టిడిపి అధినేత చంద్ర బాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలసి మాట్లాడుకుంటేనే అధికార పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నా యని, అలాంటిది రెండు పార్టీలు కలసి రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తే ఇక వైసిపికి దడ పుట్టడం ఖాయమన్నారు. వీరిద్దరి కల యిక రాష్ట్రాభివృద్ధి కోసమని, ప్రజా సంక్షేమం కోసమన్నారు. మంత్రులు వారి స్థాయిని మించి మాట్లాడుతున్నారన్నారు.

తెలుసుకోండి

## ప్రతిపక్షాల ద్వంద్వ వైఖరి మార్చుకోవాలి

రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి దాచే, దోచే పద్ధతిలో వైసిపి పాలన సాగుతుందన్నారు. అధికార పార్టీ వ్యక్తిగత సర్వేలో కూడా రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి గుబులు పట్టుకుందని అన్నారు. ఇప్పటికైనా ప్రతి పక్ష నాయకులపై ద్వంద్వ వైఖరి మానుకోవాలన్నారు.



## గంజాయి అమ్మకాలతో యువత జీవితాలు నాశనం

గంజాయి అమ్మకాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి బొబ్బిలి నియోజకవర్గ ఇంచార్జి బేబినాయన డిమాండ్ చేశారు. బొబ్బిలి, పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలతో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక లాభాలు కోసం కొంతమంది వ్యక్తులు గంజాయి అమ్మి యువత జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోరారు. గంజాయి తాగిన, అమ్మిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గవద్దని పోలీసులను కోరారు. గంజాయి అమ్మకాలు, తాగిన వారు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి అమ్మిన వారిని సమాజం నుంచి బహిష్క రించాలని కోరారు. గంజాయిపై మెతక వైఖరి అవలించవద్దని పోలీసులు, ప్రభుత్వాన్ని కోరారు. గంజాయి అమ్మకాలపై తన వద్ద కొంత సమాచారం ఉందని, పోలీసులకు ఇస్తామన్నారు.



LISTEN

గుమ్మలక్ష్మీపురం మండలం డి మండలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. టిడిపి కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి ముఖ్యఅతిథిగా వచ్చారు. మాజీ సర్పంచ్ మాసయ్యు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

టిడిపి ఎస్‌సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు అరెస్టు అక్రమం. రాజుకు ఏమైనా జరిగితే అందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిలదే బాధ్యత.

-పీతల సుజాత, టిడిపి సీనియర్ మహిళా నేత



## సంక్షిప్తం

అసహనం

### రాష్ట్రానికి పట్టిన జగన్మోహన్‌రెడ్డి వైరస్ వదిలించాలి

ఒక్క ఛాన్స్ పేరుతో ఈ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి అనే వైరస్ పట్టిందని ఉభయ గోదావరి జిల్లాల ఇన్‌ఛార్జ్ ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గోపాలపురంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి మండల ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. ఈ వైరస్‌ను వదిలించుకోవాలంటే ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని సూచించారు. చింతకాయల విజయ్ మాట్లాడుతూ సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలంటే ప్రజలు టిడిపిని గెలిపించాలన్నారు.

అసహనం

### జీవో–1 ప్రతులు భోగి మంటల్లో వేయండి

రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా తెచ్చిన జీవో నెం 1పై శాసనోల్లంఘన తప్పదని రౌండు టేబుల్ సమావేశంలో వక్తలు స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం వై.జంక్షన్‌లోని ఆనం రోటరీ హాలులో జీవో నెం - 1పై జరిగిన రౌండు టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జీవో నెంబరు 1 ప్రతులను భోగిమంటల్లో వేసి దహనం చేయాలని నిర్ణయించారు.

నిరసన

### ప్రజల కష్టాలు తీరాలంటే సైకో పోవాలి: వరుపుల

రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలంటే సైకో పోవాలి- సైకిల్ రావాలి అంటూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వరుపుల రాజా పిలుపు మేరకు తెలుగుయువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద ర్యాలీని కాకినాడ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొమ్ముల కన్నబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అస్తవ్యస్త విధానాలతో సైకో సీఎం జగన్ చేతుల్లో రాష్ట్రం సర్వనాశనమై పోయిందన్నారు.

# అభివృద్ధి అంటే బొటన్ నొక్కడం కాదు 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి': ఆరిమిల్లి

-అభివృద్ధి లేదు, పనులు లేవు
-ఇళ్ల స్థలాల్లో అన్యాయం

అభివృద్ధి అంటే బొటన్ నొక్కడం కాదని తణుకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇరగవరం మండలం తూర్పు విప్పర్రు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తూర్పు విప్పర్రు గ్రామం ఎస్సీ కాలనీలో మహిళలు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పుడు కూడా చాలా మందికి అన్యాయం జరిగిందని వాపోయారు. అభివృద్ధికి, బటన్ నొక్కే అభివృద్ధికి చాలా తేడా ఉందని ఆరిమిల్లి అన్నారు.



LISTEN

తణుకులో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యకులు గోపిశెట్టి రామకృష్ణ, జడ్డు లక్ష్మీ నరసింహమూర్తి, గోళ్లకోటి నాగరాజు, రెడ్డి రాంప్రసాద్, సాకా రామంజనేయులు, చుక్కా సాయి బాబా తదితరులు.

## వైసిపి పాలనలో సామాన్యులపై మోయలేని భారం: మంతెన

వైసీపీ పాలనలో సామాన్యులపై మోయలేని భారం పడిందని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. ఉండి మండలం మహదేవపట్నం, ఉండి గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వైసీపీ పాలనలోప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాళ్ల మండలంలో టీడీపీ మండలాధ్యక్షుడు జీవీ నాగేశ్వరరావు, బండారు వేణుగోపాలరావు, కోటి పాండురంగారావు, తోట ఫణిబాబు, కొప్పనీడి గణపతి, ఉపసర్పంచ్ పన్నాసి అబ్బులు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో పలువురు పార్టీలో చేరారు.

చేతకాని పాలన

### తణుకులో 106వ రోజు అన్నదానం

తణుకు పట్టణం అన్న క్యాంటీన్‌లో 106 రోజు అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ డా.దొమ్మేటి వెంకట సుధాకం పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇదేనా పాలన

### రవాణా వాహనాల పన్ను పెంపుతో ప్రజలపై బాదుడు

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ధరలను పెంచి నడ్డివిరుస్తున్న జగన్ రెడ్డి సర్కార్ అంటే ప్రజలకు అసహ్యం కలుగుతోందన్నారు. రవాణా వాహనాల పన్ను పెంపుతో ప్రజలపై ఏటా రూ.250 కోట్ల అదనపు భారం పడుతోందని అన్నారు. టీడీపీ పాలనలో రవాణా శాఖకు 6 నెలలకు రూ.1,500 కోట్లు ఆదాయం వచ్చేదని, జగన్ రెడ్డి బాదుడుతో 6 నెలల్లో రూ.2,131 కోట్ల ప్రజాధనాన్ని దోపిడి చేస్తున్నారని ఆరోపించారు.



LISTEN

తణుకు పట్టణం అన్న క్యాంటీన్‌లో నిర్విరామంగా జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, పార్టీ నేతలు, కార్యకర్తలు.

అరచేతిలో వైకుంఠంలా రాష్ట్రంలో పాలన ఉంది. ఇసుక, మద్యం, మైనింగ్ వ్యాపారాలు చేస్తూ సీఎం డబ్బు పోగేసుకుంటున్నారు. అభివృద్ధిని మరిచారు.

- గద్దె రామ్మోహన్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే



## సంక్షిప్తం

ఆవేదనతో

### యనమలకుదురులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం గురువారం పెనమలూరు నియోజకవర్గం లోని యనమలకుదురులో జరిగింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోడె ప్రసాద్ ఆధ్వర్యంలోని టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ దోపిడీ విధానాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంచిపెట్టారు. బోడె ప్రసాద్ మాట్లాడుతూ కాల్వ కట్టలపై అపరిశుభ్రత తాండవిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆగ్రహంతో

### సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి

ప్రజల కష్టాలు తీరాలంటే సైకో పోవాలి సైకిల్ పాలన రావాలి అని టీడీపీ నరసరావుపేట ఇన్‌చార్జి చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్‌టీ నగర్, ఎస్టీ కాలనీలో టీడీపీ నాయకులు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. చదలవాడ అరవిందబాబు పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు.

వైభవంగా

### టీడీపీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

టీడీపీ నాయకుడు కేశినేని చిన్ని సౌజన్యంతో పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవాడలోని గాంధీనగర్‌లో ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు, మిగతా వారికి కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. మహిళలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన వచ్చింది.

# మూడున్నరేళ్ల వైసిపి పాలనలో అన్నీ అక్రమాలే: శ్రీరామ్ తాతయ్య

ఆందోళన

మూడున్నరేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావని, ఉచితంగా అందే ఇసుకను రద్దు చేసి, సిమెంటు సిండికేట్‌తో చేతులు కలిపి 124 వ్యాపారాలను దెబ్బతీశారని టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా తెలుగు వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం జగ్గయ్యపేటలో ఆయన పర్యటించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు పారేపల్లి రాకేశ్ కూడా పాల్గొన్నారు. పట్టణంలోని దుకాణాల వద్దకు వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో కూడిన కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ మూడున్నరేళ్లలో ఏడుసార్లు విద్యుత్ బిల్లులు, ట్రూ అప్ చార్జీలు పెంచారని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పవర్ హాలిడేస్ తప్పనిసరి చేసి పరిశ్రమల్ని, వ్యాపారులను రోడ్డు పాలు చేశారని చెప్పారు. షాపు కేటగిరీని బట్టి నెలకు రూ.100 - రూ.15 వేల వరకూ పన్ను బాదుతున్నారని, తడి, పొడి చెత్త వేరు చేయకపోయినా, రోడ్లపై చెత్త వేసి జరిమానాలతో వ్యాపారులను వేధిస్తున్నారని చెప్పారు.

ఆగ్రహం

### పన్నుల రూపంతో బాదుడే బాదుడు

వ్యాపార సంస్థలు, షాపుల ముందు ఏర్పాటు చేసే బోర్డు సైజును బట్టి పన్నులు విధించి జేబులు కొల్లగొడుతున్నారని శ్రీరామ్ తాతయ్య మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా ప్రాపర్టీ ట్యాక్స్ తగ్గిస్తే మన రాష్ట్రంలో వసూలుచేస్తున్నారన్నారు.



LISTEN

మచిలీపట్నం నగర టీడీపీ నేతల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని టీడీపీ నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



LISTEN

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా 'జానపద వీరుడు ఎన్టీఆర్' అన్న అంశంపై ప్రసంగించిన లక్కరాజు లక్ష్మణరావు, కొడాలి వీరప్రకాశరావులను సన్మానించిన దృశ్యం

మండిపాటు

### ప్రభుత్వ విధానాలతో పేదల జీవనం దుర్భరంగా మారింది

వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలోని ప్రజలు ఎంతో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలతో మధ్యతరగతి జీవితాలపై పెనుభారం మోపారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం గన్నవరం టౌన్‌లో జరిగింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చుల అర్జునుడు ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నా మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. టీడీపీ గన్నవరం మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేపట్టిన విధివిధానాల వల్ల ఈ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. యువతను పెడదోవ పట్టిస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్‌ను గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. దేశం మొత్తంలో రాజధాని లేని రాష్ట్రంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే ఉందని, జగన్ పరిపాలనకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. టీడీపీ గన్నవరం టౌన్ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, మహిళలకు భద్రత కరువై ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయిపోయిందన్నారు.

చైతన్యరథం



రాష్ట్రాన్ని దివాలా దిశగా తీసుకెళ్లిన సీఎం జగన్‌రెడ్డి దిగిపోవాలి. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంక్షేమం పేరుతో మాట్లానివ్వడం లేదు.

- కురుగొండ్ల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే

https://www.telugudesam.org/

సహకరించండి

విజ్ఞప్తి

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలి

ప్రకాశం జిల్లా మార్కాపురంలోని స్థానిక ఒకటో వార్డులో టీడీపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి గురువారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో టీడీపి పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానికులు అభ్యర్థించారు.

ఇది ఖాయం

## వైసిపికి బుద్ధి చెప్పేందుకు జనం సిద్ధం: ముక్కు

కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ లో కనిగిరి నియోజకవర్గం టీడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు సైకో పోవాలి సైకిల్ రావాలి అనే వాల్ పోస్టర్, పాటను టీడిపి నాయకులు ఆవిష్కరించారు. దుర్మార్గపు పాలన సాగిస్తున్న సీఎం జగన్ కు తగినగుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. టీడిపి ప్రభుత్వం అధికారంలో రావటం ఖాయమని పేర్కొన్నారు.

తెలుసుకోండి

## మత్స్యకారులకు పించన్లు ఇచ్చింది టిడిపినే: దినేష్‌రెడ్డి

విడవలూరు మండలం ఊటుకూరులోని పెద్దపాలెంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' పోలంరెడ్డి దినేష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సైకో పోవాలి సైకిల్ పాలన రావాలి అని దినేష్ రెడ్డి అన్నారు. మత్స్య కారుల కోసం మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో మాట్లాడి పెన్షన్లు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ప్రసన్న అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు.



LISTEN

చిట్టమూరు మండలం, బురద గాలి, కొత్తపాలెం గ్రామంలో చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో పాల్గొన్న పాశిం సునీల్ కుమార్ తదితరులు

# వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

పాలన ఘోరం

ఒంగోలు పట్టణంలోని 36వ డివిజన్‌లో గురువారం ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పట్టణ నాయకులు నిర్వ హించారు. డివిజన్‌లో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వంవల్ల పడుతున్న ఇబ్బందులను పట్టణ అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, పట్టణ నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ 36వ డివిజన్‌లో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. జగన్ పాలనలో ఏ ఒక్కరికి మనశ్శాంతి లేకుండా పోయిందని సామాన్య ప్రజలతో పాటు రైతులు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు ఎవరూ సంతోషంగా లేరని ఇసుక, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, వంట నూనె, వరకు అన్నీ ధరలు పెంచేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇంటి పన్ను, చెత్త పన్నులు, ఎరువుల ధరలు భారీగా పెరిగిపోయిన నేపథ్యంలో పంటలకు అవసరమైన ఎరువులను కూడా రైతులు పూర్తి స్థాయిలో వాడ లేక పోతున్నారని, సారా తయారీలో బెల్లం వాడుతున్నారంటూ బెల్లం వ్యాపారం చేసే వ్యాపారులపై కేసులు పెట్టటం వైసిపి నియంత పోకడలకు నిదర్శనం అన్నారు. అప్పుల్లో మునిగిన రాష్ట్రం ఏదయ్యా అంటే జగన్ ప్రభుత్వం అని, పది లక్షల కోట్ల అప్పు చేసి, ఏటా అసలు, వడ్డీ కలిపి లక్ష కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పండుగ రోజులు వచ్చినా ప్రభుత్వ ఉద్యోగు లకు 8, 9 తేదీల వరకూ కూడా జీతాలు ఇవ్వలేని ప్రభుత్వాన్ని దేశచరిత్రలో ఏనాడైనా చూశామా ? అని అన్నారు

ఇదేం ఖర్మో

## విధ్వంసంతో పాలన మొదలు

గాడి తప్పిన ఏపీని చక్కబెట్ట గలిగిన సమర్థత చంద్ర బాబుకే ఉందని, నాడు టీడీపి ప్రభుత్వంలో బడుగు బలహీనవర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలను ప్రవేశ పెడితే జగన్ పాలన ప్రజా వేదిక విధ్వంసంతో మొదలు పెట్టాడన్నారు.



LISTEN

ఒంగోలు పట్టణంలోని 36వ డివిజన్‌లో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, వైవీ సుబ్బారావు, నల్లూరి ప్రదీప్ తదితరులు

## పంచాయతీ నిధుల మొదలు పేదోటి నోటి వరకూ లూటీనే

చిట్టమూరు మండలం, బురదగాలి, కొత్తపాలెం గ్రామంలో స్థానికులు నాయకులు ఏర్పాటు చేసిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో గూడూరు టిడిపి ఇన్‌చార్జి పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. పంచాయతీ నిధులు మొదలు, పేదోడి నోటి దగ్గర కూడు దాకా వైసిపి ప్రభుత్వం లూటీ చేస్తోందన్నారు. ఇప్పటి వరకూ లక్షకోట్ల ప్రజా ధనాన్ని మింగేశారన్నారు. ఈ మూడేళ్లల్లో ఏడు సార్లు కరెంట్ బిల్లులు పెంచారని, గతంలో 200కి మించని కరెంటు బిల్లులు, ఇప్పుడు తక్కువలో తక్కువ 600 వస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు పెట్టి ధాన్యం సేకరిస్తా మని చెప్పి, రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని అన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

- పల్లె రఘునాథరెడ్డి, మాజీ మంత్రి

## సంక్షిప్తం

ఆవేదన

### అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించారు

జగన్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశాడని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేదల కుటుంబాలు కష్టాల కడలిలో చిక్కుకుపోయాయని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. 'సైకో పోవాలి, సైకిల్ రావాలి' కార్యక్రమంలో భాగంగా గురువారం నాయకులు కడపలోని 46వ డివిజన్‌లో పర్యటించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అమీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన

### ప్రజల సమస్యలు తెలుసుకున్న టీడిపి నాయకులు

పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి పంచాయతీలోని కూరవాండ్ల పల్లెలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగ సమస్య, ఇసుక మాఫియా, అస్తవ్యస్త రోడ్లతో పడుతున్న ఇబ్బందులను వివరించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్.గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రహం

### ప్రభుత్వ పాలనలో సామాన్యులకు అన్నీ ఇబ్బందులే

తిరుపతి జిల్లాలోని డక్కిలి మండలం ఆల్తూరుపాడు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరికీ మనశ్శాంతి లేకుండా పోయిందని, సామాన్య ప్రజలతో పాటు రైతులు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు ఎవరూ సంతోషంగా లేరన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా గురువారం కడప నగరంలోని 46వ డివిజన్‌లో పర్యటించి స్థానికులకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తున్న టిడిపి నేత అమీర్‌బాబు తదితరులు

మండిపాటు

### టిడిపి హయాంలోనే ప్రజా సంక్షేమం: రమేష్ కుమార్‌రెడ్డి

రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పాటుపడేది టీడీపీ అని రాయచోటి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి చెప్పారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా రాయచోటి మండలం మాధవరం పంచాయతీలో టిడిపి నాయకులు పర్యటించారు. రమేష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి టిడిపి అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. వైసిపి బడా నాయకుల కబంధహస్తాల్లో ఉందని, గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడచూసినా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడి ప్రజలు ఇబ్బందులకుగురవుతున్నారన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల పరిశీలనకు వెళ్లిన టిఎన్‌ఎస్‌ఎఫ్ నేతలపై కేసులు

ఏర్పేడు మండలం పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదు నోటీసులు జారీ

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లిన తెలుగునాడు విద్యార్థి సమైక్య నాయకులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. చిత్తూరు జిల్లాలోని ఏర్పేడు మండలం స్థానిక పోలీస స్టేషన్‌లో ఈ కేసులు పెట్టారు. మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, 2014లో నిర్ణయించిన రేట్ల ప్రకారం ఇప్పటికీ భోజనం పెడుతున్నారని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల సంక్షేమ హాస్టళ్లలో 'పోరుబాట'కు పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి మూడున్నరేళ్ల కాలంలో రూ.27 కోట్ల మెస్‌చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, మెనూ సరిగ్గా పాటించడం లేదన్నారు. తిరుపతి పార్లమెంట్ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ మాట్లాడుతూ విద్యార్థుల తరపున పోరాడే హక్కు కూడా అఖిలపక్ష విద్యార్థి నాయకులకు లేదా అని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న కుక్, వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

అక్రమంగా

**పరిశీలనకు వెళ్లారని**

హాస్టల్‌కు వెళ్లి పరిశీలించిన తిరుపతి పార్లమెంట్ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పాలవాయి హేమంత్‌పై పోలీసులు కేసులు నమోదు చేశారు.



LISTEN

ఏర్పేడు మండలంలోని హాస్టళ్లను పరిశీలించారని టిఎన్‌ఎస్‌ఎఫ్ నేతలకు నోటీసులు ఇస్తున్న పోలీసులు

# రాష్ట్రీయం





భారతదేశ ఘనమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మన దేశ కీర్తి పతాకం స్వామి వివేకానందని స్ఫూర్తిగా తీసుకుని దేశప్రగతికి, ప్రజాశ్రేయస్సుకి పాటుపడదాం.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

https://www.telugudesam.org/



LISTEN

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో గురువారం టీటీడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను గజమాలతో సత్కరిస్తున్న పార్టీ నాయకులు.

కలయిక

## లోకేశ్‌ను కలిసిన టిడిపి నాయకులు

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేశ్‌ను గుంతకల్లుకు చెందిన టిడిపి అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కలిశారు. హైదరాబాద్‌లోని లోకేశ్‌ను కలసి ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శ్రీ వెట్టికంటి ఆంజనేయస్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. టీడీపీ పట్టణ అధికార ప్రతినిధి లక్ష్మయ్య యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు మోహన్ తదితరులు ఉన్నారు.



అస్తవ్యస్తం

## సైకో పాలనకు చరమగీతం పాడాలి

రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలంటే సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వరుపుల రాజా పిలుపుమేరకు తెలుగుయువత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ర్యాలీని కాకినాడ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొమ్ముల కన్నబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అస్తవ్యస్త విధానాలతో సైకో సీఎం జగన్ చేతుల్లో రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని, ప్రజలు అవస్థలు పడుతూ రాష్ట్రాభివృద్ధి 40 ఏళ్ళు వెనక్కి వెళ్లిందన్నారు. ఈ సైకో ఊరుకో సైకోను తయారుచేస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సిఎంను చేయాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల కసరత్తు

# తెలంగాణ టిడిపిలో బీసీలకు పెద్దపీట

### తొలిసీటు నాయీబ్రాహ్మణ వర్గాలకే
### విలేకరుల సమావేశంలో టీటీడిపి అధ్యక్షుడు కాసాని వెల్లడి

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సంచలన నిర్ణయం తీసుకున్నది. ఈ ఏడాది జరుగనున్న అసెంబ్లి ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల కసరత్తు ప్రారంభించింది. శాసనసభ ఎన్నికలలో తొలి సీటు బీసీ వర్గాలకు కేటాయిస్తున్నట్టు తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో కాసాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తొలి టిక్కెట్‌ను నాయీబ్రాహ్మణ వర్గానికి కేటాయించనున్నట్టు తెలిపారు. నాయీ బ్రహ్మణసంఘం ఒకే పేరును సూచించాలని, వారు సూచించే పేరుని అభ్యర్థిగా ప్రకటించటం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో నాయీబ్రాహ్మణ వర్గాలకు పార్టీ టిక్కెట్ ఇచ్చిన దాఖలాలు లేవని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ 12 కులాలు వుంటాయన్నారు. వారందరి సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. బీద, బడుగువర్గాల అభ్యున్నతిని రాజకీయ మనుగడకు నాందిపలికిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆ ఘనత తెలుగుదేశం పార్టీకె దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిగా బీసీల అభివృద్ధే అజెండాగా తెలంగాణలో పార్టీని పునర్నిర్మిస్తామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికలలో బీసీలకే పెద్దపీట వేసి ప్రతి బీసీ కులానికి ఒక సీటు ఇవ్వనున్నట్టు వెల్లడించారు. త్వరలోనే పార్టీ కి సంబంధించిన అన్నీ కమిటీలను నూతనంగా ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. బస్సు యాత్ర, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ వంటి కార్యక్రమాలను త్వరలోనే నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు కాసాని వివరించారు. ఫిబ్రవరి 12 లేదా 13 తేదీలలో నిజామాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఎన్టీఆర్, చంద్రబాబులు వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించారు. విలేకరుల సమావేశంలో తిరునగరి జ్యోత్స్న, అట్లూరి సుబ్బారావు, కుందారపు కృష్ణాచారి, గుళ్ళపల్లి ఆనంద్‌లు పాల్గొన్నారు. అడ్వకేట్ యాదీలాల్ కాసానిని గజమాలతో సత్కరించారు.

ర్యాలీ

## మార్కాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్థానిక ఒకటో వార్డు నందు టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానికులు అభ్యర్థించారు.

# పేద ప్రజలకు అండగా నిలబడేది టిడిపినే

పేద ప్రజలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీనే అని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. స్థానిక మహాదేవపట్నంలో గ్రామంలోని యువతను టిడిపిలోకి కండువా కప్పి ఆహ్వానించారు. వైసిపి పాలనతో విసిగిపోయి టిడిపిలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసి పూర్తి స్థాయిలో మెజారిటీ సాధించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసి, పేద ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వం తీసుకురావాలని యువతకు సూచించారు. పెద్దఎత్తున్న టిడిపి శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.



LISTEN

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మంతెన రామరాజు, టిడిపి నాయకులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1919



డాక్టర్ మర్రి చెన్నారెడ్డి జయంతి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండుసార్లు పని చేశారు. తర్వాత యూపీ గవర్నర్ అయ్యారు.

వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

శుక్రవారం, 13 జనవరం 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



ఆంధ్రప్రదేశ్‌లో రూ.2లకే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న అప్పటి ముఖ్య మంత్రి అన్న నందమూరి తారక రామారావు

## సుప్రీంకోర్టు రూల్స్‌ను ఉల్లంఘిస్తున్నారు

టిడిపి నేతలు. శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి. అరెస్టులు చేసే సమయంలో పోలీసులు దాష్టికంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు అందుకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించడం విచారకరం. ఈ కేసుల్లో సాధారణంగా పోలీసులు లేదా స్థానిక రెవెన్యూ అధికారులే ఫిర్యాదుదారులుగా ఉండటం గమనించదగ్గ విషయం. నిందితుల జాబితాతో పాటు ఎఫ్ఐఆర్‌లో ఇతరులు అని చేర్చడం ఆశ్చర్యకరంగా ఉంది. సెక్షన్ 307 లేదా ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ పెడుతున్నారు. రాష్ట్రంలోని మాచర్ల. కుప్పం. తంబళ్లపల్లె తదితర ప్రాంతాల్లో నమోదైనా ఎఫ్ఐఆర్‌లలో కూడా ఇదే ధోరణి కనిపించడం గమనార్హం. వైసీపీ నేతలపై నామ మాత్రపు కేసులు పెడుతున్నారు. అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించడం. పోలీసుల అధికార దుర్వినియోగాన్ని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి. కోర్టులో రిమాండ్‌ల తిరస్కరణను పరిశీలిస్తే రాజకీయ ప్రతీకారం తీర్చుకోవటానికి టిడిపి మద్దతుదారులపై అక్రమ కేసులు పెడుతున్నారన్న విషయం పలు సందర్భాల్లో నిరూపితమవుతోంది. పోలీసులు యూనిఫామ్. నేమ్ బ్యాడ్జీ లేకుండా వచ్చి నిందితులను తీసుకువెళ్తున్నారు. ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించడమే. పుంగనూరులో పది రోజుల్లో దాదాపు 80 మంది టీడీపి మద్దతు దారులపై కేసులు బనాయించారంటే వారు ఎంత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారో అర్థమవుతుంది. ఇవాళ అధికార పక్ష నేతలు చెప్పారు కదా అని వారి మెప్పు కోసం అత్యుత్సాహం ప్రదర్శిస్తే రేపు బోనులో నిలబడాల్సింది తామేనన్న విషయం పోలీసులు గ్రహిస్తే మంచిది.

## వాహనాలపై మళ్లీ పన్ను బాదుడు

రకరకాల పన్నులతో ప్రజలను నడ్డి విరుస్తున్న జగన్ సర్కారు దృష్టి ఇప్పుడు రవాణా రంగాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రయాణ వాహనాలపై అదనంగా 25% పన్నులు మోపడానికి రంగంలోకి దిగింది. గూడ్స్ ఆటోల నుంచి లారీలు, బస్సుల వరకు దేనికి మినహాయింపు లేకుండా వీటిపై వైసీపీ సర్కార్ పన్నులు బాదనుంది. దీనివల్ల ఒక్కో లారీపై రూ.పదివేల వరకు అదనపు భారం పడనుంది. బస్సులపై పన్నులు పెంచితే పరోక్షంగా ఆ భారమంతా ప్రయాణీకులపై పడుతోంది. వాహనాల్లో బరువు పెరిగే కొద్దీ పన్నుల భారం అదే స్థాయిలో పడనుంది.కాంట్రాక్ట్ క్యారియర్ బస్సులో సీటుకు రూ.250 చొప్పున త్రైమాసిక పన్ను పెంచారు. మొత్తానికి సరుకు, ప్రయాణీకుల రవాణా వాహనాలపై ఏడాదికి రూ.200 కోట్లు బాదనున్నారు.

## మహిళా చట్టాలకు మరింత పదును పెట్టాలి




శ్రీనివాస ప్రసాద్

ప్రభుత్వాలు ఎన్ని కఠిన చట్టాలు చేస్తున్నా మహిళలపై అఘాయిత్యాలు ఆగటంలేదు. మహిళలపై హింస ఆందోళనకర స్థాయికి చేరుకుంది. దీనికి శాశ్వత పరిష్కారంపై ప్రతిఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరముంది. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో దిశ చట్టం అమలులోకి తీసుకువచ్చినట్టు చెబుతున్నప్పటికీ, ఫలితం కానరావడం లేదు. దాదాపు అన్ని రంగాలలోనూ మహిళలు వివక్షను ఎదుర్కొంటున్నారు. ఆ క్రమంలోనే ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. కొంతమంది మహిళలు తమపై జరుగుతున్నా అఘాయిత్యాలు. వేధింపుల గురించి పైకి చెప్పుకోలేక లోలోన కుమిలిపోతున్నారు. కొద్దిమంది మాత్రమే తమకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటుతూ న్యాయంకోసం పోరాడుతున్నారు. మహిళలపై వివిధ రూపాలలో హింస, దాడులు ప్రపంచవ్యాప్తంగా అన్నీ దేశాలలో వుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక అఘాయిత్యానికి గురవుతున్నారు గణాంకాలు తెలుపుతున్నాయి. ఇది సభ్యసమాజం సిగ్గుపడాల్సిన అంశం. మహిళలపై జరుగుతున్నా అత్యాచారాలలో బాలికలపైనే ఎక్కువగా జరుగుతున్నట్టు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీన్ని తీవ్రంగా పరిగణించాల్సి వుంది. ముక్కుపచ్చలారని పసికందులపై దారుణాలకు ఒడిగట్టే వారు నాగరిక సమాజంలో జీవించటానికి అర్హులుకారు. వారిని కఠినంగా శిక్షించాల్సిందే. ఎన్నో సందర్భాలలో నేరం చేసిన వారు యధేచ్ఛగా సంచరిస్తున్నా ఏమీచేయలేని నిస్సహాయ స్థితి ప్రస్తుతం వివిధ సందర్భాలలో ఎదురవుతోంది. ఈ విధమైన నేరాల విషయంలో సౌదీ, ఇరాన్, ఇరాక్ వంటి గల్ఫ్ దేశాలలో అమలవుతున్న చట్టాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. అందుకే ఆయా దేశాలలో మహిళలపై అత్యాచారాలు అనే సంఘటనలు కానరావు. తెలిసీ తెలియని యుక్త వయస్సులో ప్రేమాకర్షణకు గురయి. అది విఫలం అయిన సందర్భాలలో కొన్ని ఉన్మాద సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఆన్ లైన్ వ్యసనం సైతం ఈ విధమైన సంఘటనలకు ఆస్కారం కలిగిస్తోంది. ఏమాత్రం పరిచయంలేని మహిళల ఫోన్ నంబర్లు సేకరించి అసభ్య సందేశాలు పంపించటం, చాటింగ్ చేయటం వంటివి ఇటీవలి కాలంలో అధికమయ్యాయి. మహిళా చట్టాల అమలుకు అవసరమైన యంత్రాంగాన్ని ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి. ప్రజలలోనూ అవగాహన, చైతన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా వున్నది.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



నల్లి, బొబ్బర తెగుళ్ళ కారణంగా పూత రాలిపోయి, దిగుబడి తగ్గిన మిర్చిపంట. సూచనలు ఇవ్వని వ్యవసాయశాఖ. కన్నీరు మున్నీరు అవుతున్న మిర్చి రైతును ఆదుకోలేని మీరు రైతు ప్రభుత్వమని ఎలా చెప్తారు? - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## ఏమన్నారంటే



### జగనన్న తోడు కాదది జగనన్న కీడు: డూండి రాకేశ్

'జగనన్న తోడు జగన్ వ్యాపారులకు చేస్తున్నాడు కీడు అని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండి రాకేశ్ విమర్శించారు. చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం పేరుతో జగన్ తన మీడియాను బాగుచేస్తున్నాడని దుయ్యబట్టారు. ఈ నాలుగేళ్లలో జగన్ వ్యాపారులకు చేసిన మేలు కంటే కీడే ఎక్కువన్నారు. ఎందరు చిరువ్యాపారులకు జగన్ హామీగా ఉండి రుణాలు ఇచ్చాడో చెప్పగలరా అని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం రెండు కార్పోరేషన్ల ద్వారా 22 లక్షల వ్యాపారులకు, సబ్సిడీ రుణాలు ఇచ్చిందని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం వస్తేనే వ్యాపారులకు స్వర్ణయుగం వస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ వ్యాపారి బాగోలేదని జగన్ అనే వ్యాపారే బాగున్నారని మండిపడ్డారు.



### తిరుమలను దోపిడీ కేంద్రంగా మార్చిన జగన్: పుట్టా

పరమపవిత్రమైన తిరుమలను జగన్ తన దోపిడీకి నెలవుగా చేసుకున్నాడని టీటీడీ మాజీఛైర్మన్ పుట్టాసుధాకర్ యాదవ్ ఆరోపించారు.తనపరివారంతో కలిసి భక్తుల్ని నిలువునా దోచుకుంటు న్నారని విమర్శించారు. భక్తుల వసతిగదుల అద్దెను విపరీతంగా పెంచారన్నారు. అంతేకాకుండా లడ్డూ ప్రసాదం ధర రూ.20నుంచి రూ.50 పెంచారన్నారు. మధ్యతరగతి, సామాన్యభక్తులకు గతంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శనం లభించేదన్నారు. జగన్ పాలనలో వేంకటేశ్వరుని దర్శనం భక్తులకు దుర్లభమైందన్నారు. దర్శనం కోసం రోజులతరబడి పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు.



### జీవోని సస్పెండ్ చేయడం సంక్రాంతి పండుగ: అశోక్‌బాబు

హైకోర్టు జీవో నెంబర్ 1ని సస్పెండ్ చేయడం రాష్ట్రంలోని ప్రజాస్వామ్య వాదులందరికీ సంక్రాంతి పండుగ లాంటిదని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు తెలిపారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ఉన్న జీవో నెంబర్ 1ను ప్రజాలందరూ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. హైకోర్టు ఈ జీవోను సస్పెండ్ చేయడం హర్షించదగ్గ పరిణామం. ఈ సస్పెన్షన్ తాత్కాలికమైనప్పటికీ కోర్టులు జీవోను తప్పు పట్టడమనేది సిగ్గుచేటని ఆయన అన్నారు. ర్యాలీలు, ఊరేగింపుల వల్లనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్న సంగతి జగన్ గ్రహించాలని అన్నారు.



### పాడి రైతులను మోసం చేస్తున్న జగన్: నక్కా ఆనంద్‌బాబు

పాడి రైతులను నిలువునా మోసం చేస్తూ, రాష్ట్రంలోని డెయిరీలకు రూపాయి కూడా సాయం చేయని జగన్, గుజరాత్‌లోని అమూల్‌కు అప్పణంగా రూ. 6 వేల కోట్లు కట్టబెడుతున్నారని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో సహకార రంగాన్ని పునరుద్ధరిస్తామని చెప్పి పూర్తిగా గాలికొదిలేశారన్నారు. కమీషన్ల కోసం అమూల్ డెయిరీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని ఏపీ పాడి రైతుల డెయిరీలను గుజరాత్‌లోని అమూల్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు.



### పేదవారి నడ్డివిరుస్తున్న జగన్: యనమల

అధిక ధరలు పెంచి జగన్ పేదవారి నడ్డి విరుస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఆరోపించారు. జగన్ సర్కార్ అంటే ప్రజలకు అసహ్యం కలుగుతోందన్నారు. రవాణా వాహనాల పన్ను పెంపుతో ప్రజలపై ఏటా రూ.250 కోట్ల అదనపు భారం పడుతోందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో రవాణా శాఖకు 6 నెలలకు రూ.1,500 కోట్ల వరకూ ఆదాయం వచ్చేదని జగన్ రెడ్డి బాదుడుతో 6 నెలల్లో రూ.2,131 కోట్ల ప్రజాధనాన్ని దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే 3 సార్లు ఆర్టీసీ ఛార్జీలు, 2 రెట్లు మద్యం ధరలు పెంచారని, 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేదలను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుతం రవాణ రంగంపై కూడా భారీ పన్నులు వేశారని ఆయన పేర్కొన్నారు.



### 'సైకో పోవాలి, సైకిల్ రావాలి': మాజీ ఎమ్మెల్యే రావి

కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో 'సైకో పోవాలి, సైకిల్ రావాలి' అంటూ యువగళం పాదయాత్రను జయప్రదం చేయ్యాలని వినూత్న కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. టీడీపీ శ్రేణులతో కలిసి 108సార్లు నినాదాలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ గత 20 ఏళ్ళుగా గుడివాడ పట్టణానికి పట్టిన కొడాలి నాని శనిని అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. సైకో పాలన నుండి ప్రజలను విముక్తులను చేయడమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలో పోరాడతామని తెలిపారు. ఎంతో పట్టుదలతో దేశంలోనే తలమానికమైన హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ విజయవాడలో నెలకొల్పారని గుర్తుచేశారు. దీనికి రాజశేఖరరెడ్డి పేరు పెట్టడం దుర్మార్గమని ఆయన అన్నారు.

# ప్రయాణ దోపిడి

## ప్రైవేట్ బస్సుల టికెట్ రేట్లు అదనం




సంక్రాంతి వచ్చిందంటేనే ప్రైవేట్ ట్రావెల్స్ దందాకు పెద్ద పండగ వచ్చినట్లే ఉంటుంది. సంక్రాంతి రద్దీని ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్‌ను ఆసరాగా తీసుకుని చార్జీలను భారీగా పెంచేశారు. సాధారణ రోజుల్లో ఉండే ధరల కంటే 50 నుంచి 100 శాతం వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ప్రయాణికులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని ప్రయాణీకులు వాపోతున్నారు. అటు రైళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. తూర్పు కోస్తా రైల్వే, దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసిన 10 ప్రత్యేక రైళ్లలో బెర్తులు ఖాళీ లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చే వారికి చెమటలు పడుతున్నాయి. ముందస్తు రిజర్వేషన్ చేసుకొనివారు ప్రైవేట్ ట్రావెల్స్‌పై ఆధారపడుతుంటారు. ప్రభుత్వం కూడా డిమాండ్‌కు తగ్గట్టు బస్సు సర్వీసులు నడపడటం లేదని ప్రయాణీకులు వాపోతున్నారు. సంక్రాంతి అంటే ఉభయ గోదావరి జిల్లాలకు పెట్టింది పేరు. చాలా మంది గోదావరి జిల్లాలకు ప్రయాణమవుతుంటారు. దానికి అనుగుణంగా ఆర్టీసీ ఏర్పాట్లు చేసిన ఈ సారి ఎక్కువ మంది సొంతూళ్లకు ప్రయాణమవుతుండటంతో పలు ఇబ్బందులు గురవుతున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# సాంకేతికం



వాట్సాప్‌లో పోల్ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఒక ప్రశ్నకు 12 వరకు ఆప్షన్లు ఇవ్వొచ్చు. ఒకే ఆప్షన్ రెండు సార్లు ఇస్తే మాత్రం తీసుకోదని. ఆండ్రాయిడ్. ఐఓఎస్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని వాట్సాప్ స్పష్టం చేసింది.

# రిపబ్లిక్ డే సేల్ ఆఫర్ల జాతర మొదలు



ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ మరో అదిరే సేల్ తో వినియోగదారుల ముందుకు వచ్చింది. గ్రేట్ రిపబ్లిక్ డే సేల్  ను ప్రకటించింది. ఈ నెల 19 నుంచి ఈ సేల్ ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ సేల్ 4 రోజుల పాటు.. అంటే జనవరి 22 వరకు కొనసాగనుంది. ప్రైమ్ వినియోగదారులకు 24 గంటల ముందే అంటే జనవరి 18న ఈ సేల్ ప్రారంభం కానుంది. గతేడాది సెప్టెంబర్ 23న గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ను ప్రారంభించింది అమెజాన్ ఆ సేల్ లో ఎలక్ట్రానిక్స్ ముఖ్యంగా స్మార్ట్ ఫోన్లు. టీవీలు. ఇయర్ ఫోన్స్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులపై భారీ డిస్కౌంట్ ను ప్రకటించింది అమెజాన్. అయితే.. ఆ సేల్ చాలా రోజుల పాటు కొనసాగినా డిస్కౌంట్ ఆఫర్లు మాత్రం కొన్ని రోజులే ఉన్నాయి. దీంతో మళ్లీ అమెజాన్ నుంచి భారీ సేల్ ఎప్పుడు వస్తుందా? అంటూ వినియోగదారులు ఎదురు చూస్తున్నారు. ఈ తరుణంలో గ్రేట్ రిపబ్లిక్ డేస సేల్ ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడంతో వినియోగదారుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 15 రోజుల ముందే సేల్ తేదీలను ప్రకటించడంతో షాపింగ్ చేయాల్సిన వస్తువుల జాబితాను సిద్ధం చేసుకుంటున్నారు. అయితే.. ఈ సేల్ లో ఆఫర్ల వివరాలను మాత్రం ఇంకా వెల్లడించలేదు అమెజాన్. మరో రెండు రోజుల తర్వాత నుంచి ఆఫర్ల వివరాలను ఒక్కొక్కటిగా వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్డుతో  కొనుగోలు చేసే వారికి మాత్రం 10 శాతం అదనపు తగ్గింపు ఉంటుందని ప్రకటించింది ఈ కామర్స్ సంస్థ.

సలహాలు



## ఇకపై సెల్‌ఫోన్‌లోనే టీవీ చూడొచ్చు

సెల్‌ఫోన్‌లో యాప్‌ల ద్వారా వివిధ కార్యక్రమాలు చూస్తున్న వారికి గుడ్‌న్యూస్. అన్నిరకాల టీవీ కార్యక్రమాలనూ నేరుగా సెల్‌ఫోన్‌కే ప్రసారం చేసే విధానం త్వరలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ముందుగా పైలట్ ప్రాజెక్టుగా దీన్ని దేశ రాజధాని ప్రాంతం అమలుచేయనున్నట్లు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ కార్యదర్శి అపూర్వచంద్ర వెల్లడించారు.  ఇది దాదాపు ఎఫ్ఎం రేడియోలాగే పనిచేస్తుంది. అందులో రేడియో ఫ్రీక్వెన్సీని అందుకునేందుకు ఒక రిసీవర్ ఉంటుంది. బ్రాడ్ బ్యాండ్. బ్రాడ్ కాస్ట్ టెక్నాలజీలను కలిపి సెల్‌ఫోన్లలో డిజిటల్ టీవీ కార్యక్రమాలు అందుకునేలా చేస్తారు. తద్వారా మల్టీమీడియా కంటెంట్ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా వస్తుంది.

## గాడ్జెట్స్




కెనాన్ వినియోగదారుల కోసం మిర్రర్ లెస్ కెమరాగా EOS M50ని లాంచ్ చేసింది. మరియు తన M సెరిస్‌లో వస్తున్న మొదటి 4k వీడియో రికార్డింగ్ కెమరాగా పేర్కొనింది.



వాచీలు సాధారణంగా ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో వస్తాయి. మీరు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేటప్పుడు ఉత్పత్తి వివరణ నుండి ఖచ్చితమైన సమయాన్ని తెలుసుకోవచ్చు.

5000ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో అండ్రాయిడ్ 12 సపోర్ట్‌తో డ్యూయల్ రియర్ కెమెరా సిస్టమ్‌తో రానుందని తెలిపింది. ఇటీవల లాంఛ్ అయిన రెడ్‌మి ఏ1కు అప్‌గ్రేడెడ్ వెర్షన్‌గా రెడ్‌మి ఏ1ం ఎంట్రీ ఇస్తోంది.







ఇది క్విక్ ఛార్జ్ 3.0తో 8.200mAh బ్యాటరీని ప్యాక్ చేస్తుంది. మరియు. ఇది స్నాప్‌డ్రాగన్ 821 SoC ద్వారా కూడా శక్తిని పొందుతుంది. ఇది క్విక్ ఛార్జ్ 3.0తో 8,200mAh బ్యాటరీని ప్యాక్ చేస్తుంది.




ఇన్ఫినిక్స్ 43వై1 ఫుల్ హెచ్‌డి రిజల్యూషన్‌తో 43-అంగుళాల స్క్రీన్‌తో వస్తుంది. డిస్ ప్లే బ్రైట్ నెస్ 300 నిట్స్,  ఇది హెచ్ సీజీ తో స్పష్టమైన ఫీచర్స్ కి కూడా సపోర్ట్ చేస్తుంది. 20డబ్ల్యూ స్పీకర్ ఇన్ఫినిక్స్ 43వై1తో అందించారు. ఈ స్పీకర్ డాల్బీ అట్మోస్‌కు కూడా సపోర్ట్ చేస్తుంది.

4జీ ఫీచర్ ఫోన్. స్మార్ట్ ఫోన్ తీసుకొచ్చిన రిలయన్స్ జియో.. ఇప్పుడు 5జీ సేవల్లోకి ఎంటరవుతున్న వేళ.. మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎంబెడెడ్ 4జీ సిమ్ కార్డ్‌తో.. అతి తక్కువ ధర 184 డాలర్ల (రూ.15 వేలు)కు లాప్‌టాప్ డెవలప్ చేస్తున్నదని జియో సన్నిహిత వర్గాల కథనం. జియో లాప్‌టాప్‌ను జియో బుక్ అని పిలుస్తారని తెలుస్తోంది. అంతే కాదు.. జియో లాప్‌టాప్ అల్టర్నేటివ్‌గా టాబ్లెట్‌గా కూడా ఉపయోగించొచ్చు.



జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



> కాంగ్రెస్ బస్సు యాత్రకు దిశ నిర్దేశం లేదు. సిద్ధరామయ్యను, డీకే శివకుమార్‌లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వలనే అభివృద్ధి జరుగుతోంది.
>
> -బి.శ్రీరాములు, కర్ణాటక రవాణాశాఖ మంత్రి



# 'సంక్షోభ' ప్రపంచం కోలుకునేదెప్పుడు? పరిష్కారంలో దక్షిణాది దేశాలే దిక్సూచి

ప్రపంచం సంక్షోభంలో ఉందని, ఈ అస్థిరత ఎంతకాలం ఉంటుందో అంచనా వేయడం కష్టమని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. పరిస్థితులపై ఆధారపడే చట్రం నుంచి వ్యవస్థలు తప్పించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 21వ శతాబ్దంలో ప్రపంచ వృద్ధి దక్షిణాది దేశాల నుంచే వస్తుందని ఆయన అన్నారు. వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ వర్చువల్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగించారు. ఆహారం, ఇంధనం, ఎరువుల ధరలు పెరగడం, కోవిడ్-19 మహమ్మారి ఆర్థిక ప్రభావం, వాతావరణ మార్పుల వల్ల కలిగే ప్రకృతి వైపరీత్యాలపై మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. కొత్త సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త ఆశలు, కొత్త శక్తిని తెస్తున్నాయన్నారు. యుద్ధం, సంఘర్షణ, తీవ్రవాదం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు చూసిన మరో కష్టతరమైన సంవత్సరం నుంచి కొత్త సంవత్సరంలోకి ప్రవేశించామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థలను మార్చగల సరళమైన, కొలవదగిన స్థిరమైన పరిష్కారాలు గుర్తించడం ప్రస్తుత ఆవశ్యకమని ప్రధాన మంత్రి అన్నారు. గ్లోబల్ సౌత్ కలిసి కొత్త, సృజనాత్మక ఆలోచనలను ఉత్పత్తి చేయగలదని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ ఆలోచనలకు జి-20, ఇతర వేదికలపై మన స్వరానికి ఆధారాలున్నాయని, ఈ స్వరం మన సామూహిక భవిష్యత్తు కోసం ఒక సమిష్టి ప్రయత్నమని ఆయన చెప్పారు. సమ్మిట్‌లో తన ముగింపు వ్యాఖ్యలలో మోదీ మాట్లాడుతూ, సదస్సులో మనందరి మనసుల్లో ఉన్న సాధారణ సవాళ్లను బయటకు తీసుకు వచ్చిందని చెప్పారు.

తేల్చేశారు

## ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉండరు: నితీష్

బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన కేబినెట్‌లో ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉంటారన్న ఊహాగానాలకు స్వస్తి పలికారు. అయితే కూటమి భాగస్వామ్య పక్షాలైన రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ పార్టీల నుంచి కొందరు కొత్త ముఖాలను కేబినెట్‌లోకి తీసుకోవచ్చన్నారు. ఉపముఖ్య మంత్రుల గురించి వస్తున్న వదంతులను ఖండించారు.



నమ్మలేం

## సరిహద్దు వెంబడి పరిస్థితి స్థిరమైనా, అనూహ్యమే!

చైనాతో సరిహద్దు వెంబడి పరిస్థితి స్థిరంగా ఉందని, అయితే అనూహ్యంగా కనిపిస్తోందని ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే గురువారం తెలిపారు. ఏదైనా ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కోవడానికి భారత సైనికులు తగినంతగా మోహరించినట్లు చెప్పారు.ఆర్మీ డేకి ముందు జరిగిన విలేకరుల సమావేశంలో జనరల్ పాండే మాట్లాడారు.



స్నేహభావం

## నెతన్యాహుకు భారత్ ఆహ్వానం

కొత్తగా ఎన్నికైన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం టెలిఫోన్ సంభాషణ జరిపారు. సాధ్యమైనంత త్వరలో భారత్ పర్యటనకు రావలసిందిగా ఆహ్వానించారు. నెతన్యాహును మోదీ అభినందించారు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రిగా నెతన్యాహు ఆరోసారి ఎన్నికైనందుకు .ఆయనకు విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

మంచి చెడు

## ఢిల్లీలో పాలనా నియంత్రణపై సుప్రీం కోర్టులో విచారణ



ఢిల్లీ రాష్ట్రంలోని సివిల్ సర్వీసులపై తమకు నియంత్రణ లేకపోతే ప్రభుత్వం అసలు పనిచేయలేదని సుప్రీంకోర్టుకు కేంద్రం స్పష్టంచేసింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ నియంత్రణపై కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం మధ్య తలెత్తిన వివాదంపై చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఢిల్లీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, ప్రజల అభీష్టాన్ని నెరవేర్చాలని కోరుకునే ఏ ప్రభుత్వానికైనా పోస్టులు సృష్టించడం, వ్యక్తులను నియమించడం, అవసరమైన విధంగా మార్చడం వంటి అధికారం ఉండాలని వాదించారు. సివిల్ సర్వీసెస్‌పై ఢిల్లీ ప్రభుత్వానికి నియంత్రణ లేకపోతే ప్రతి సమస్యపై పనితీరు నిలిచిపోతుందని అన్నారు.

అపనమ్మకం

## ప్రాణం తీసిన 15 సంవత్సరాల క్రితం ఆట

కేరళలో ఓ వ్యక్తి 15 ఏళ్ల క్రితం ఆడిన ఆటపై తన స్నేహితుడు సంతోష్‌ను హత్య చేశాడు. కేరళలోని కొల్లాం జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది.సంతోష్ హత్యకు గురైన రోజు, ఇరువురు మాట్లాడుకున్నారు. ప్రకాష్, సంతోష్ 15 సంవత్సరాల క్రితం మలయాళంలో 'మ' అనే అక్షరాన్ని చెప్పి ఒకరినొకరు కొట్టుకునే గేమ్ ఆడారు. సంతోష్ కొట్టడం వల్లే తన ఆరోగ్య సమస్యకు కారణమని ప్రకాష్ నమ్మాడు. పెళ్లయ్యాక పిల్లలు కలగకపోవడానికి ఇదే కారణమని అతను భావించి హత్యకు పాల్పడినట్టు తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఇది 2023 సంవత్సరం. ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంకా ముగియలేదుగానీ పరిస్థితుల్లో మార్పు వస్తోంది. గెలుపు ఎవరిదో తెలుస్తోంది. మూడవ ప్రపంచ యుద్ధం జరగదు.

- జెలెన్‌స్కీ ఉక్రెయిన్ అధ్యక్షుడు



LISTEN

దాడుల కారణంగా అనేక నగరాల్లో విద్యుత్ బ్లాక్‌అవుట్లు, నీటి అంతరాయం ఏర్పడింది. మాస్కో దళాలు తూర్పున బఖ్ముట్, సోలెడార్ చుట్టూ సుదీర్ఘమైన రక్తపాత యుద్ధాన్ని ఎదుర్కోవలసి వస్తోంది.

# పుతిన్ వ్యూహం ఫలించేనా?!

## ఉక్రెయిన్‌లో రష్యా టాప్ కమాండర్‌కు ఉద్వాసన

ఉక్రెయిన్‌తో యుద్ధంలో ఎదురవుతున్న ఎదురుదెబ్బలకు టాప్ మిలటరీ కమాండర్‌ను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బాధ్యుడిగా చేశారు. అందుకే ఉక్రెయిన్‌లో ఉన్నత సైనిక కమాండర్‌కు ఉద్వాసన పలికి రష్యన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ చీఫ్, జనరల్ వాలెరి గెరాసిమోవ్‌ను జాయింట్ గ్రూపింగ్ ఆఫ్ ట్రూప్స్ (ఫోర్సెస్) కమాండర్‌గా నియమించారు. ఈ వివాదంలో తన దళాలకు ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వాలెరీ గెరాసిమోవ్‌ను ఇన్‌ఛార్జ్‌గా ఉంచిందని రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది. 'రష్యన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ చీఫ్ ఆర్మీ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ జాయింట్ గ్రూపింగ్ ఆఫ్ ట్రూప్స్ (ఫోర్సెస్) కమాండర్‌గా నియమితులయ్యారని మంత్రిత్వ శాఖ తెలిపింది. గెరాసిమోవ్‌కు గత మూడు నెలలుగా ఉక్రెయిన్‌లో రష్యా దళాలకు కమాండర్‌గా ఉన్న సెర్గీ సురోవికిన్ డిప్యూటీ అవుతారు. సురోవికిన్ మరో ఇద్దరు జనరల్స్ ఒలేగ్ సల్యుకోవ్, అలెక్సీ కిమ్‌లతో కలిసి పని చేస్తారని ప్రకటన పేర్కొంది. "ప్రత్యేక ఆపరేషన్ నాయకత్వ స్థాయి పెరుగుదల చేతిలో ఉన్న పనుల స్థాయిని విస్తరించడం, దళాల మధ్య సన్నిహిత పరస్పర చర్యను నిర్వహించాల్సిన అవసరంతో ముడిపడి ఉం'దని మంత్రిత్వ శాఖ తెలిపింది. దాడికి మద్దతుగా రష్యా ప్రధాన టెలిగ్రామ్ ఛానెల్‌ళ్లలో ఒకటైన రైబార్, సుదీర్ఘ ఆపరేషన్ నుంచి మాస్కో దళాలకు మరిన్ని చూపించడానికి ఈ చర్య సహాయపడుతుందా అనే సందేహాన్ని వ్యక్తంచేసింది. మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌లో "కంపోనెంట్లను తరలించడం వల్ల మొత్తం మారదని రైబార్ అభిప్రాయపడింది. రష్యా సైన్యం వరుస యుద్ధ పరాజయాలను ఎదుర్కొన్నందున అక్టోబర్‌లో ఉక్రెయిన్‌లో ఆటుపోట్లను మార్చే బాధ్యత సురోవికిన్ అప్పగించారని భావిస్తున్నారు. ఆయన్ని క్రూరత్వానికి మారుపేరుగా చెబుతారు.

ప్రశంస

### ఉక్రెయిన్‌పై ప్రపంచ స్పందనకు హక్కుల సంఘం ప్రశంస

ఉక్రెయిన్‌పై రష్యా దాడికి అంతర్జాతీయ ప్రతిస్పందనను మానవహక్కుల కమిషన్ ప్రశంసించింది. ఇతర సంఘర్షణల్లో చిక్కుకున్న పౌరుల పట్ల కూడా అదే శ్రద్ధ చూపాలని ప్రభుత్వాలను కోరింది. ప్రకాశవంతమైన కాంతిలా ఉక్రెయిన్ ఉందని హసన్ అన్నారు.



దాడి

### ఆఫ్ఘాన్ విదేశాంగ శాఖ వద్ద పేలుడు: ఐదుగురు మృతి

ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లోని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెలుపల పేలుడు సంభవించిందని, ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో పేలుడు సంభవించింది. స్థానిక సమయం (11.30 గంటలు) కాబూల్ పోలీసు ప్రతినిధి ఖలీద్ జద్రాన్ రాయిటర్స్‌తో చెప్పారు. మృతుల సంఖ్యపై ఆయన వివరాలు వెల్లడించలేదు.పేలుడు అనేక మంత్రిత్వ శాఖలు ఉన్న వీధిలో చెక్‌పోస్టులతో భారీ భద్రత ఉన్న ప్రాంతంలో జరిగింది.

### పాక్ పంజాబ్ సీఎంపై విశ్వాసం

పాకిస్థాన్‌లోని పంజాబ్‌లో అర్ధరాత్రి జరిగిన నాటకీయ పరిణామాల్లో ముఖ్యమంత్రి చౌదరి పర్వేజ్ ఎలాహి అసెంబ్లీ విశ్వాసాన్ని పొందారు. దీంతో పదవీచ్యుతుడైన ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కోరికపై అసెంబ్లీ రద్దుకు మార్గం సుగమమైంది. అసెంబ్లీ రద్దును ఆపేందుకు పీఎంఎల్‌ఎన్‌కి చెందిన పంజాబ్ గవర్నర్ బలిగుర్ రెహ్మాన్ సీఎం ఎలాహి విశ్వాసపరీక్ష పొందాలని కోరారు. అప్పట్లో గవర్నర్ ఆదేశాన్ని పాటించడంలో విఫలమైనందుకు ఎలాహి మరియు అతని క్యాబినెట్‌ను డి-నోటిఫై చేశారు.

### అల్లర్లకు కారకులైన వారిని బహిష్కరిస్తాం: బోల్సోనారో

ఆదివారం ప్రభుత్వ భవనాలను దోచుకోవడంలో పాల్గొన్న వారిని పార్టీ నుంచి బహిష్కరవంచాలని బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో ఆదేశించారు. ఆదివారం బ్రెజిల్ కాంగ్రెస్, సుప్రీంకోర్టుల్లో జరిగిన విధ్వంసాన్ని ఆయన ఖండించారు."పార్టీ సభ్యులు ఆ ప్రభుత్వ భవనాలను ధ్వంసం చేస్తున్న వీడియోలలో కనిపిస్తే, మేము వెంటనే వారిని బహిష్కరిస్తాము." అని ఒక ఇంటర్వ్యూలో అతను చెప్పాడు. తన పార్టీకి ప్రాతినిధ్యం వహించని అతివాద మైనారిటీ వల్ల ఈ విధ్వంసం జరిగిందన్నారు.



అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ గత కార్యాలయంలో న్యాయ బృందం అదనపు పత్రాలను కనుగొన్నది. ఈ విషయం గురించి తెలిసిన వ్యక్తి అసోసియేటెడ్ ప్రెస్‌తో చెప్పారు. బైడెన్ లాయర్లు వాషింగ్టన్‌లోని అతని మాజీ కార్యాలయ స్థలంలో "తక్కువ సంఖ్యలో" వర్గీకృత పత్రాలను కనుగొన్నారని అధ్యక్షుడి తరపు న్యాయవాది చెప్పిన కొన్ని రోజుల తర్వాత ఈ విషయం వెల్లడైంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



'ప్రేక్షకులు, అభిమానులు నన్ను కమర్షియల్ సినిమాల్లో చూడటానికే ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మనకి ఏం కావాలనే దాని కంటే ప్రేక్షకులు మనం నుండి ఏం కోరుకుంటున్నారో అది ఇవ్వడానికే మొదటి ప్రాధాన్యత ఇస్తాను' - చిరంజీవి, నటుడు



5

కేజీఎఫ్ మూవీకి ఐదు సీక్వెల్స్ ఉంటాయని, ఒక్కో సీక్వెల్‌లో హీరోలు మారుతూనే ఉంటారని కేజీఎఫ్ నిర్మాత విజయ్ కిరగందూర్ చెప్పుకొచ్చారు.



## స్టార్ హీరోలతో జతకట్టనున్న అనూ ఇమ్మానుయేల్!

ఇప్పటి వరకు చాలా సినిమాల్లో నటించినా, అనుకున్న స్థాయిలో ఆ చిత్రాలు విజయాన్ని సాధించలేకపోయాయి. కానీ తాజాగా విడుదలైన 'ఊర్వశివో రాక్షసివో' సినిమాతో అనూ ఇమ్మానుయేల్ తన నటనతో మంచి మార్కులే సంపాదించుకుంది. ఆ సినిమా సక్సెస్ తర్వాత ఇప్పుడు కొన్ని పెద్ద ప్రొడక్షన్ హౌస్‌ల నుంచి ఆమెకు తెగ కాల్స్ వస్తున్నాయట. ఇప్పటికే అనూ కార్తీ హీరోగా ఒక సినిమాకి సంతకం చేసింది. ఇక తాజాగా సూపర్ స్టార్ మహేష్‌బాబు, యంగ్ టైగర్ ఎన్టీఆర్‌ల సినిమాల కోసం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. SSMB28లో రెండవ హీరోయిన్‌గా మారే అవకాశం ఉందని సమాచారం.



## ట్విటర్ ఖాతాను డీయాక్టివేట్ చేసిన ప్రశాంత్‌నీల్

కేజీఎఫ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టు అందించాడు ప్రశాంత్ నీల్. కేజీఎఫ్, కేజీఎఫ్2 ప్రాజెక్ట్‌లతో గ్లోబల్ బాక్సాఫీస వద్ద కన్నడ సినీ పరిశ్రమ స్థాయిని చాటి చెప్పాడు. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ యశ్‌ను స్టార్‌గా నిలబట్టడమే కాకుండా ప్రశాంత్ నీల్‌కు స్టార్ డైరెక్టర్ స్టేటస్ తెచ్చిపెట్టింది. తాజాగా ప్రశాంత్‌నీల్‌కు సంబంధించిన వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ప్రశాంత్ నీల్ ట్విటర్ ఖాతాను డీయాక్టివేట్ చేశాడు. ఈ స్టార్ డైరెక్టర్ రీసెంట్‌గా యశ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ చివరి ట్వీట్ చేశాడు. కేజీఎఫ్ డైరెక్టర్ ఇంతకీ ఇలా హఠాత్తుగా ట్విటర్‌ను డీయాక్టివేట్ చేయడానికి కారణమేంటని అంతా చర్చించుకుంటున్నారు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య 3వ వన్డే మ్యాచ్ జనవరి 15న జరగనుంది.



## ఆన్‌లైన్‌లో భారత్ వర్సెస్ కివీస్ మ్యాచ్ టిక్కెట్లు: అజారుద్దీన్

మ్యాచ్ టిక్కెట్ల విషయంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) పకడ్బందీ చర్యలకు దిగుతున్నది. ఈ నెల 18న ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి వన్డే జరుగనుంది. ఇందుకు సంబంధించి టిక్కెట్లన్నీ ఆన్‌లైన్‌లో అందరికీ అందుబాటులో ఉంచుతున్నట్లు హెచ్‌సీఏ ప్రకటించింది. ఆన్‌లైన్‌లో నేటి నుంచి 16 వరకు టిక్కెట్లు అమ్ముతారు.

### నేటి మ్యాచ్‌లు

జింబాంబ్వే x ఐర్లాండ్
(సా.4.30 నుంచి)

## నేటి నుంచి హాకీ ప్రపంచ కప్ 47 ఏండ్లుగా భారత్‌కు నిరాశే



పురుషుల హాకీ ప్రపంచ కప్ 2023 నేటి నుంచి ఈ నెల 13 నుంచి హాకీ ప్రపంచకప్ జరగనుంది. వరుసగా రెండోసారి భారత్ ఈ మెగా టోర్నీకి ఆతిథ్యమిస్తున్నది. 2018లో ఇండియానే హోస్ట్‌గా వ్యవహరించింది. 1971లో ప్రారంభమైన హాకీ ప్రపంచకప్‌లో ఇది 15వ ఎడిషన్. ఈ టోర్నీలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్ పాకిస్తాన్. ఆ జట్టు ఇప్పటివరకూ నాలుగు సార్లు విశ్వవిజేతగా నిలిచింది. అయితే ఆశ్చర్యకరంగా ఈసారి వరల్డ్ కప్‌కు పాకిస్తాన్ కనీసం అర్హత కూడా సాధించకపోవడం గమనార్హం. ఈ టోర్నీని భారత్‌లో నిర్వహించడం ఇది నాలుగోసారి. తొలిసారి 1982 (ముంబై) లో నిర్వహించగా ఆ తర్వాత 2010 (ఢిల్లీ), 2018 (ఒడిషా)లలో కూడా భారత్ ఆతిథ్యమిచ్చింది. హాకీ ప్రపంచకప్‌కు ఇన్నిసార్లు ఆతిథ్యమిచ్చిన దేశం మరోకటి లేదు. అంతేగాక వరుసగా రెండోసారి కూడా భారత్‌లోనే టోర్నీ జరుగుతుండం విశేషం. గత ఎడిషన్‌లో బెల్జియం విశ్వవిజేతగా నిలిచింది. దీంతో బెల్జియం ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్నది. భారత్ విషయానికొస్తే గత ఎడిషన్‌లో క్వార్టర్స్‌లో నెదర్లాండ్స్ చేతిలో ఓడిన టీమిండియా ఇప్పుడు మాత్రం కప్పుకొట్టాలనే పట్టుదలతో ఉంది. భారత జట్టు చివరిసారి 1975లో కప్ నెగ్గింది. ఆ తర్వాత 47 ఏండ్లు కావస్తున్నా భారత్‌కు నిరాశే ఎదురవుతున్నది. హాకీ ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి టోర్నీని రెండు వేదికలలో నిర్వహిస్తున్నారు. అంతకుముందు జరిగిన ప్రతీ టోర్నీలో ఒకే వేదికలో మ్యాచ్‌లను నిర్వహించేవారు.

ఫార్మాట్ ఇలా : హాకీ ప్రపంచకప్ - 2023లో 16 జట్లు పాల్గొంటున్నాయి. నాలుగు గ్రూప్‌లుగా విడిపోయిన ఈ జాబితాలో భారత్ పూల్ - డిలో ఉంది. ఈ గ్రూప్‌లో ఇంగ్లాండ్, స్పెయిన్, వేల్స్‌లు కూడా ఉన్నాయి. షెడ్యూల్‌లో భాగంగా ప్రతి పూల్ లోని జట్టు మిగతా మూడు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. పూల్‌లో టాప్ నిలిచిన జట్టు క్వార్టర్స్‌కు చేరుతుంది. నాలుగు పూల్స్ నుంచి నాలుగు జట్లు క్వార్టర్స్‌కు చేరతాయి. కాగా ఒక్కో పూల్‌లో రెండు, మూడు స్థానాల్లో ఉన్న జట్లు క్రాస్ ఓవర్స్‌లో మరో పూల్ జట్లతో నాకౌట్ మ్యాచ్‌లలో ఆడతాయి. అందులో నుంచి మరో నాలుగు జట్లు క్వార్టర్స్‌కు చేరనున్నాయి. తర్వాత సెమీస్, ఫైనల్స్ ఉంటాయి.

జగన్‌పాలనలో వ్యవస్థలన్నీ నాశనమైనాయి. ప్రతిపక్షాలను అడ్డుకోవడానికి తెచ్చిన జీవోను హైకోర్టు సస్పెండ్ చేయడం జగన్‌కు చెంపపెట్టు. దుర్మార్గపు పాలనకు అంతిమ ఘడియలు సమీపించాయి.

- భూమా అఖిలప్రియ, మాజీ మంత్రి



వసంతాల తెలుగుదేశం

# స్వామి వివేకానంద స్ఫూర్తిగా ముందుకెళదాం

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో స్వామి వివేకానంద చిత్ర పటానికి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పూలు వేసి నివాళులు అర్పించారు. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో కూడా వివేకానంద జయంతి వేడుక జరిగింది. ఎమ్మెల్సీ అశోక్‌బాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ "ఒకమంచి ఆలోచన లక్షలాదిమందిని కదిలిస్తుందని, లక్షలమంది కలయిక ఉన్నతమైన సమాజాన్ని కదిలిస్తుందన్న వివేకానందుడి వ్యాఖ్యల్ని రాష్ట్రయువత ఆచరించి, నిజం చేయాల్సిన సమయం వచ్చిందని, చంద్ర బాబుని ముఖ్యమంత్రిని చేయాలన్న ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుంటేనే, ఏపీ యువత జీవితాల్లో కొత్తవెలుగులు వెల్లివిరుస్తాయని అన్నారు. మాజీఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ, టీడీపీ జాతీయ అధికారప్రతినిధి గురజాల మాల్యాద్రి పాల్గొన్నారు.





# సమస్యలపై సలహాలు, సూచనలు కావాలి : వైబివి రాజేంద్రప్రసాద్

ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈ నెల 23న విజయవాడలో 'బాలోత్సవ్ భవన్'లో ఏర్పాటు చేయబోయే అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడును ఆహ్వానిస్తూ, ఆయన ఛాంబర్‌లో కలిసి ఆహ్వాన పత్రం అందజేసినట్లు పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు, ఎంపీటిసిలు, జడ్పిటీలు, ఎంపిపిలు, జిల్లా పరిషత్ చైర్మన్లు వారి సమస్యలను, ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులైన వారు ఎదుర్కొంటున్న సమస్యలపైన, వారి హక్కులను సాధించుకోవడానికి చేసే పోరాటంలో వారి మద్దతు కోరుతూ, అంతేకాకుండా గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పంచాయతీల బలోపేతం కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతూ ఆయన్ను కలిసి ఆహ్వానం పలికినట్లు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ రాజ్ కమిషనర్‌కు కూడా వినతి పత్రం అందజేశారని ఆయన తెలిపారు. సర్పంచ్‌లపై సచివాలయ ఉద్యోగుల పెత్తనాన్ని అరికట్టాలని కోరామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జంపన వీర శ్రీనివాస్, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

### దోపిడి

సంక్రాంతి సందర్భంగా ప్రైవేటు బస్సుల చార్జీలు మూడింతలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారు. ఏపీ, కర్నాటక , వివిధ ప్రాంతాలకు ప్రైవేటు బస్సులు నడుస్తున్నాయి

### బాదుడు

ఏపీలో రవాణా వాహనాలపై మూడు నెలల పన్ను 25 నుంచి 30 శాతానికి పెంచారు. అభ్యంతరాలుంటే నెల రోజుల్లో తెలపాలని నోటిఫికేషన్ జారీ చేశారు. వాహనాలపై రూ.200 కోట్లు బాదుడు

### దాడి

వైసిపి హిందూమతంపై దాడి చేస్తుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్ అన్నారు. తిరుమలలో వసతి గదుల రేట్లు పెంచి, భక్తులు రాకుండా చేస్తున్నారని, భక్తులకు దర్శనం దొరకకుండా కుట్రలు చేస్తుందన్నారు.

## శుభపరిణామం

చీకటి జీవో నెం 1 ను హైకోర్టు సస్పెండ్ చేయడం శుభపరిణామం అని అమరావతి బహుజన జేఏసీ అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య అన్నారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ తెచ్చిన జీవో అంతిమంగా ప్రజల హక్కులనే కాలరాస్తోందని, ప్రభుత్వ స్వచ్ఛందంగా జీవోను రద్దుచేసుకోవాలని, న్యాయస్థానం మొట్టికాయలు వేసినా, నాకేంటి అనే ధోరణి మానుకోవాలని ఆయన అన్నారు.



LISTEN

మదనపల్లి పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద లోకేష్ పాదయాత్రకు మద్దతు తెలుపుతున్న రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు తదితరులు

ఇదేం కర్మ

## సంక్రాంతి కానుక ఏది? : మాజీ మంత్రి గొల్లపల్లి



రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి కానుక లేకుండా ఇదేం ఖర్మ అంటూ మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. అప్పనరామునిలంక గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొని ఆరువందల కుటుంబాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో సంక్రాంతి కానుకగా తెల్లరేషన్ కార్డు దారులకు ఏడు రకాల వస్తువులతో కిట్‌ను అందించేవారన్నారు.

స్వాగతం

## నారావారిపల్లెలో భారీ స్వాగత ఏర్పాట్లు

సంక్రాంతి పండుగకు కుటుంబసభ్యులతో సహా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికేందుకు టిడిపి శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 15 వరకు చంద్రబాబు ఇక్కడే ఉంటారు. రోడ్డు మార్గంలో భారీగా ఫ్లెక్సీలు, తోరణాలు ఏర్పాట్లు చేయనున్నట్లు పులివర్తి నాని పర్యవేక్షిస్తున్నట్లు టిడిపి నేతలు తెలిపారు.